


## యూరియా కొరతపై తుమ్మలతో బిఎల్ఆర్ భేటీ

సమృద్ధిగా యూరియా

గురువారం వరకు రైతుల సమస్యకు చెక్

2

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

బుధవారం | 10 | సెప్టెంబర్ | 2025 | పేజీలు: 08




# రెండు కళ్ళలా... అభివృద్ధి, సంక్షేమం

## తప్పు జరిగితే ఉపేక్షించేది లేదు

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

అర్హులందరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్లు

కూసుమంచి మండలంలో అభివృద్ధి పనుల శంఖుస్థాపన

క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులు, కాటమయ్య కిట్లు, ఇందిరమ్మ మహిళా శక్తి పథకం క్రింద క్రిస్టియన్‌లకు కుట్టు మిషన్లు పంపిణీ


**ఖమ్మం/అక్షిత బ్యూరో :** అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ హౌజింగ్ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గంలో మంత్రి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి శ్రీజతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు.నర్సింహులగూడెం గ్రామంలో కిష్టాపురం నుండి నర్సింహులగూడెం వరకు రూ. 1.33 కోట్ల రూపాయలతో చేపట్టనున్న బిటి ..మిగతా 2లో

## చదువుతోనే విద్యార్థుల భవిత

గిర్మాజిపేట పాఠశాల ఆకస్మిక తనిఖీ

మెరుగైన విద్య బోధించాలి

కలెక్టర్ సత్య శారద



**వరంగల్, అక్షిత బ్యూరో :** చదువుతోనే విద్యార్థుల భవిష్యత్తు సాధ్యమని కలెక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం వరంగల్ ఆటోనగర్ లోని గిర్మాజీపేట ప్రభుత్వ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న ..మిగతా 2లో





## విద్యార్థులకు నాణ్యమైన విద్య

బాలానగర్ మండలం ఉడిత్యాల

జడ్పి ఉన్నత పాఠశాల, పల్లె దవాఖాన తనిఖీ

కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించి పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ..మిగతా 2లో



## గుండెలు పిండేలా విద్యార్థినుల రోదన

కంటతడి పెట్టిన విద్యార్థినులకు ఓదార్పు

బాలికల గురుకుల పాఠశాలలో ఇన్ స్పైర్, ఇగ్ నైట్

ఎమ్మెల్యే మట్టా

**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :** విద్యార్థినిల చెప్పిన కష్టాలు, కుటుంబ పరిస్థితులు గుండెలను పిండి చేశాయి. కంట తడిపెట్టిన విద్యార్ధిని లను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఓదార్చారు. విద్యార్థినీ, విద్యార్థులకు చదువు, అమ్మ, నాన్న, జీవిత నడవడిక గురించి ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మోటివేషన్ ..మిగతా 2లో

## యూరియా కొరతపై తుమ్మలతో బిఎల్ఆర్ భేటీ

### సమృద్ధిగా యూరియా

### గురువారం వరకు రైతుల సమస్యకు చెక్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** హైదరాబాద్ లోని రాష్ట్ర సెక్రటేరియట్ లో మరోసారి యూరియా కొరత, రైతుల సమస్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మంగళవారం మరోసారి కలిసి విన్నవించారు. త్వరగా యూరియా సమస్యను పరిష్కరించాలని మంత్రికి విన్నవించడంతో గురువారం వరకు సమస్యను పూర్తిగా తీర్చేందుకు రైతులకు కావాల్సినంత యూరియాను సమకూర్చుతామని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు హామీ ఇచ్చారని తెలిపారు.

## గుండెలు పిండేలా విద్యార్థినుల రోదన



మొదటి పేజీ తరువాయి...

క్లాస్‌లలో భాగంగా పెనుబల్లి మండలం లంకపల్లి గురుకుల పాఠశాలలో జరిగిన మోటివేషనల్ క్లాస్ లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు గుండెలు పిండేలా రోధించారు. ఈ మోటివేషన్ క్లాస్ లతో మా కుటుంబ కష్టాలు, మా తల్లి తండ్రుల గొప్పతనం, చదువు ఎంత గొప్పదో అనే విషయం నేర్చుకున్నాం అని స్వయంగా విద్యార్థినులు తెలుపుతూ భవిష్యత్తులో ఎంతో మంచిగా చదువుకొని ఉన్నత స్థితిలో ఉంటాము అని పాఠశాల ఉపాధ్యాయులకు మరియు ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కి తెలిపారు. కంట తడిపెట్టి బాధతో ఏడ్చిన చిన్నారులను స్వయంగా దగ్గరకు వచ్చి ఓదార్చారు ఎమ్మెల్యే రాగమయిదయానంద్. అనంతరం లంకపల్లి గురుకుల పాఠశాల విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు డాక్టర్ మట్టా దంపతులు...సత్తుపల్లి నియోజకవర్గంలోని పాఠశాల మరియు కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు రాష్ట్ర చరిత్రలో ఎక్కడా లేని విధంగా చిన్నారుల భవిష్యత్ గురించి ఆలోచించి ఇన్ స్పైర్ అండ్ ఇగ్ నైట్ ఫౌండేషన్ వారి టీమ్ తో కలిసి గొప్ప మోటివేషన్ క్లాసు నిర్వహించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లి తండ్రులు మరియు పట్టణ మేధావులు, ప్రజల నుండి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కార్యక్రమంలో లంకపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూపరాణి, ఉపాధ్యాయులు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, షేక్ కరీముల్లా, మోటివేషన్ క్లాస్ టీమ్ సుధాకర్, రంజిత్ మరియు బృందం పాల్గొన్నారు.

## చదువుతోనే విద్యార్థుల భవిత



మొదటి పేజీ తరువాయి...

మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించిన అనంతరం విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి, మెరుగైన విద్య బోధించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఆర్ ఓ విజయలక్ష్మి, తహసీల్దార్ ఇక్బాల్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు భోపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు కళ్ళలా... అభివృద్ధి, సంక్షేమం

మొదటి పేజీ తరువాయి...

రోడ్డు నిర్మాణ పనులకు కిష్టాపురం నుండి పోచారం వరకు రూ. 1.61 కోట్ల రూపాయలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కిష్టాపురం నుంచి ముత్యాలగూడెం వరకు రూ. 2.40 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.



జుజ్జులరావుపేట గ్రామంలో రూ. 88 లక్షలతో జుజ్జులరావుపేట ఆర్అండ్ బి రోడ్డు నుండి మల్లాయిగూడెం పిఆర్ రోడ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూసుమంచి తహసిల్దార్ కార్యాలయంలో శాండ్ బజార్ ను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే ఇసుక అందించాలని సదుద్దేశంతో ఒక టన్ను గోదావరి ఇసుకను రూ. 1100 కే అందించనున్నట్లు మంత్రి తెలిపారు. స్థానికులకు ఇతర అవసరాలకు టన్ను ఇసుక రూ. 1300 కి విక్రయించడం జరుగుతుందని అన్నారు. ఎక్కడా తప్పులు జరగకుండా అధికారులు పనిచేయాలని చిన్న తప్పు జరిగిన ఉపేక్షించేది లేదని మంత్రి అన్నారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేలకొండపల్లి మండలంలో 42, ఖమ్మం రూరల్ మండలంలో 82 మొత్తం 124 మంది లబ్ధిదారులకు కాటమయ్య రక్ష కిట్లు పంపిణీ కూసుమంచి మండలానికి చెందిన 18 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణీ పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 20 మంది క్రైస్తవ మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయిన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఎనిమిది లక్షల పందొమ్మిది వేల కోట్ల అప్పు రాష్ట్రంపై మోపిందని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా 500 రూపాయల గ్యాస్ సిలిండర్ ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని అన్నారు. రైతులకు మద్దతుగా 21 వేల కోట్లతో 2 లక్షల వరకు పంట రుణమాఫీ 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన రేషన్ కార్డు సమస్యలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరించి 7 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డుల్లో సభ్యుల చేర్పులు చేశామన్నారు. పేదలకు అండగా ఉండే మన ప్రభుత్వం మొదటి విడతగా రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు, త్వరలో రెండో విడత ఇస్తామని అన్నారు. విడతల వారిగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని మంత్రి అన్నారు. పేదవారికి కష్టం కలగకుండా ఈ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకుంటూ పేదవాడికి ఇచ్చిన ప్రతి మాటను ప్రభుత్వం నెరవేర్చుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి జ్యోతి, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్ అండ్ బి ఇఇ పవార్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, మండల వ్యవసాయ అధికారిణి వాణి, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య

మొదటి పేజీ తరువాయి...

సూచించారు. మంగళవారం బాలానగర్ మండలంలో ఉడిత్యాల గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, గుండెడ్ గ్రామంలో పల్లె దవాఖానాను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత జడ్పి ఉన్నత పాఠశాలను సమర్థించి పాఠశాల ప్రాంగణ మంతా తిరిగి పరిసరాలను పరిశీలించారు. పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. తరగతి గదిలో విద్యార్థుల సంఖ్యపై ఆరా తీశారు. విద్యార్థుల సంఖ్యలో కొంత మంది విద్యార్థులు తరగతులకు హాజరు కాకపోవడం గమనించి విద్యార్థులు పాఠశాలకు హాజరు కాకుంటే స్వయంగా ఉపాధ్యాయులు ఫోన్ చేసి తల్లిదండ్రులని అడిగి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. అక్షయపాత్ర భోజనం రుచిగా మెనూ ప్రకారం ఉందా? అని కలెక్టర్ విద్యార్థులను అడిగారు. పాఠశాలకు రాని విద్యార్థులకు తోటి విద్యార్థులు మీరు చెప్పాలి అని కలెక్టర్ విద్యార్థులకు చెప్పారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, ఎటువంటి సందేహాలు ఉన్నా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. అనంతరం పాఠశాల సిబ్బందితో ప్రత్యేకంగా పాఠశాలలో ఎమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు టాయిలెట్స్ లేవని, మిషన్ భగీరథ త్రాగు నీటి పైపు లైన్ ద్వారా త్రాగు నీరు రావటం లేదని, పాఠశాల కు పాక్షికంగా ఉన్న కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి



చేయాలని, పాఠశాల బయట రోడ్డుపైకి పోకుండా గేట్ కావాలని హెడ్ మాస్టర్ పి.సురేష్ కుమార్, కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ ప్రహరీ పూర్తి, గేట్ మంజూరు చేస్తానని తెలిపారు. మిషన్ భగీరథ పైపు లైన్ ద్వారా త్రాగు నీటి సరఫరా సంబంధిత అధికారులు పరిష్కరిస్తారని తెలిపారు. పాఠశాల ఆవరణలో గ్రౌండ్ లో విద్యుత్ తీగలు కిందికి వేలాడడం గమనించి ఎస్పిసిడిఎల్ఎస్ ఈ కి ఫోన్ చేసి సమస్యను తెలిపి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మండలంలో గుండెడ్ గ్రామంలో పల్లె దవాఖానాను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్య చికిత్సకు వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఓపి వివరాలు? పల్లె దవాఖానా పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి? అని అడిగింది? పల్లె దవాఖానా పరిధిలో 7 గ్రామాలు ఉన్నాయని తెలిపారు. మందుల కొరత ఉందా అని వైద్య సిబ్బందిని అడిగారు. మందుల కొరత లేదని తెలిపారు. ఆసుపత్రికి ఎక్కువగా ఏ కేసులు వస్తున్నాయి? డెంగ్యూ, చికెన్ గున్యా కేసులు వస్తున్నాయా అని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగారు. డెంగ్యూ కేసులు రాలేదని, ఫీవర్ కేసులు వస్తున్నాయి అని తెలిపారు ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చిన రోగి ఒకరు టైఫాయిడ్ ఫీవర్ వచ్చింది. “”మాది నేర్లపల్లి గ్రామం, మా గ్రామంలో ఫీవర్ సమస్య ఎక్కువగా ఉంది అని తెలిపారు. గ్రామంలో వైద్య సిబ్బంది ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కలిగించాలని, పంచాయతీ, మిషన్ భగీరథ శాఖల సమన్వయంతో వ్యాధుల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు జిల్లా కలెక్టర్ వెంట తహశీల్దార్, ఏంపిడిఓ ఉన్నారు.

## ఆరుట్లలోని బీరప్ప గుడి వద్దకు

# సీసీరోడ్డు ప్రారంభం

**ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు ప్రారంభం**

**బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యం**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి**

**మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి:** మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన కురుమ కులస్థుల కులదైవం బీరప్ప స్వామి గుడి వద్దకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో రూ.10 లక్షల నిధులతో మంజూరైన సిసి రోడ్డు పనులను మంగళవారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని ఆరుట్ల గ్రామ కురుమ కులస్తులు ఎమ్మెల్యేని కలిసి సిసి రోడ్డు కావాలని అడగగానే ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారని అన్నారు. బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,ఆరుట్ల మాజీ సర్పంచ్ లు అనంగల్ల యాదయ్య, సుంకరి పాండరీనాథ్, మాజీ ఎంపీటీసీ లు కావలి శ్రీనివాస్, లాలగారి శ్రీకాంత్,విఆర్ వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నరసింహగౌడ్,మార బౌరమ్మలక్ష్మణ్,కంబాలపల్లి బుగ్గరాములు,బుట్టికృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య దాసరమోని రమేష్,నాయకులు కావలి బుగ్గరాములు, గుడిమల్ల చంద్రయ్య,మారగోని మాసయ్య గౌడ్, మార సురేష్,అంతటి రాజు గౌడ్, తలారి కృష్ణ, చిందం శ్రీశైలం,బుడిగల పరమేష్, ఆర్ల శ్రీకాంత్,పాండాల శ్రీనివాస్, కురుమ సంఘం పెద్దలు మారబీరప్ప, అరిగే కిష్టయ్య, రావుల యాదయ్య,చిందం ఐలయ్య, ఆర్ల బీరుమల్లేష్, చిందం రఘుపతి, రావుల బీరయ్య, చిందం జంగయ్య, రావుల సాయి, ఆర్ల శివ ,తదితరులుపాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**నంగునూరు అక్షిత ప్రతినిధి:** నర్మెట గ్రామనికి చెందిన లింగంపల్లి మల్లవ్వ గుండెపోటుతో మరణించగ ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తక్షణ సహాయంగా 5000 రూపాయలు వారి కుటుంబానికి అందిచగ ఇట్టి మొత్తాన్ని జప శ్రీకాంత్ రెడ్డి అద్వర్యం లో అబ్దుల్ అజిత్ , శనిగరం బాబు , నాయిని రవీందర్ రెడ్డి , కూతురి రాజిరెడ్డి, నార్లాపురం శ్రీనివాస్ ,పుప్పాల నారాయణ, గంద మాల కుమార్ , గందమాల శ్రీకాంత్ ,గోనేపల్లి రాములు లింగంపల్లి బాబు చేతుల మీదుగ కుటుంబ సభ్యులకు అందించి పరామర్శించారు.వారి కుటుంబానికీ హరీష్ రావు అండగా ఉంటానని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమములో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులూ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు కాళోజి నారాయణ రావు

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రజా కవి కాళోజీ 111వ జయంతి ఉత్సవాన్ని (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం) పురస్కరిం చుకుని మంగళవారం హనుమకొండ కాళోజీ జంక్షన్ లో గల ఆ మహనీయుని నిలువెత్తు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తదితరులు

# దేశ వ్యాప్తంగా యూరియా కొరత



**సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 09, అక్షిత న్యూస్:** దేశ వ్యాప్తంగా యూరియా కొరత ఉందని బిజేపి నాయకులే చెబుతున్నారని, ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టడం సరైంది కాదని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం యూరియా కొరతను త్వరితగతిన పరిష్కారించాలని, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఈ బాధ్యత తీసుకోవాలన్నారు. కాళేశ్వర ప్రాజెక్టు నిర్మాణంలో ఎవరు లాభ పడ్డారని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి నాటి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆస్తులు కూడగట్టుకున్నారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టులో జరిగిన అవినీతి పై విచారణ చేపట్టాలని సిబిఐని కాంగ్రెస్ ప్రభుత్వం కోరితే భయం ఎందుకు అన్నారు. ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సామాజిక మాధ్యమాల్లో అసభ్య పదజాలం ఉపయోగించి రాష్ట్ర ముఖ్య మంత్రిని, కాంగ్రెస్ నాయకులను, వారి కుటుంబ సభ్యులను అవమానించడం సిగ్గుచేటన్నారు. ఇకపై ఇలాంటి అన్ పార్లమెంటరీ భాషను వాడితే పోలీసులు కాదు మా పార్టీ నాయకులు, కార్యకర్తలే మీ పని పడతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉంద్రుగొండ గిరి దుర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఊర రామ్మూర్తి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా, నాయకులు వెలుగు వెంకన్న, నిమ్మల వెంకన్న, ఫారుఖ్, జ్యోతి కరుణాకర్ లు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా కాళోజి జయంతి ఉత్సవాలు



**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రజా కవి కాళోజీ 111వ జయంతి ఉత్సవాన్ని (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం) వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కాళోజీ కి నివాళులు అర్పించిన వారిలో అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్ రావు, శ్రీనివాస్ తో పాటు ఏ.ఓ, ఏసీపీలు, ఆర్.ఐలు, ఇన్స్ స్పెక్టర్లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి




**వరంగల్, అక్షిత బ్యూరో:** కాకతీయ యూనివర్సిటీ బీసీ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో కేయూ విసి ఆచార్య కె ప్రతాపరెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. యూనివర్సిటీలో జనాభా దామాషా ప్రకారం బీసీ అద్యాపకులకు 56 శాతం పరిపాలన పదవులు అందించాలని, బీసీ అధ్యాపకుల సంఘానికి ఒక ఆఫీసు రూమ్ కేటాయించాలని, యూనివర్సిటీలో బీపీ మండల్ విగ్రహం నిలబెటట్టడానికి అనుమతి ఇవ్వాలని, ఎంబీసీ సంచార జాతుల విద్యార్థులకు హాస్టల్ సదుపాయాలు కల్పించాలనే డిమాండ్ల ను ఉపకులపతి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కేయూ వి,సి ఆచార్య ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ గడ్డం కృష్ణయ్య జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎర్రబోజ్జు రమేష్ సలహాదారులు డాక్టర్ తిరునహరి శేషు ఉపాధ్యక్షులు డాక్టర్ బ్రహ్మయ్య జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీధర్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్యాం సుందరా చారి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగయ్య డాక్టర్ శశిధర్ డాక్టర్ ఉషా కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు

## దాద్ పల్లి గ్రామంలో నిరుపయోగంగా ఉన్న పశువుల నీటి తొట్టిలు

### అధికారులు మేల్కొని నీటి తోట్టిలను సిద్ధం చేయాలని గ్రామస్తులు డిమాండ్



ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి: మంచాల మండలం దాద్ పల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా పశువుల తొట్టిలు నిరుపయోగంగా ఉంది. మరొక పశువుల తొట్టి పగిలిపోగా మరమ్మతులకు కూడా నోచుకోలేదు. రెండు నీటి తొట్టిలు వినియోగంలో లేకపోవడంతో గ్రామంలో ఉన్న మూగజీవాలకు తాగడానికి నీరు లేక పశువులు గొంతేండి పోతున్నాయి. పశువులకు కనీస అవసరమైన నీటి తొట్టిలు వినియోగంలో లేకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనమని గ్రామస్థులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు మేల్కొని నీటి తొట్టిలను సిద్ధం చేయాల్సిందిగా కోరుతున్నారు.

## గుండాల సాదిక పుట్టినరోజు సందర్భంగా 50 కేజీల బియ్యం పంపిణీ




నార్కట్ పల్లి, అక్షిత ప్రతినిధి,సెప్టెంబర్ 09:- బిజెపి పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గుండాల నరేష్ పవిత్రల కూతురు గుండాల సాదిక నాలుగో జన్మదిన సందర్భంగా నార్కట్ పల్లి మండల కేంద్రంలో గల ఆదరణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు మరియు 50 కేజీల బియ్యం తన మిత్రులతో కలిసి వారి తల్లిదండ్రులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నడింపల్లి శ్రవణ్ కుమార్, దూదిగామ నాగరాజు, జిట్టా శేఖర్, మేడ బోయిన సైదులు, కారంగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పి పి ఆర్ ను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి

### పశువైద్యశాల డాక్టర్ రవీ



నార్కట్ పల్లి పల్లి ,అక్షిత ప్రతినిధి, సెప్టెంబర్ 09 :మండల పరిధిలోని చౌడంపల్లి గ్రామంలో మంగళవారం పి పి ఆర్ (పుర్రు )వ్యాక్సిన్ వేయడం జరిగింది. అనంతరం నార్కట్ పల్లి పశువైద్యశాల డాక్టర్ రవి నాయక్ మాట్లా డుతూ.. 600 గోర్లు, 145 మేకలకు పిపిఆర్ ఇంజక్షన్ వేయడం జరిగిందని. ప్రతి రైతు గొర్ర సంఘం నాయకులు, చైర్మన్లు, సభ్యులు, రైతుల సద్వినియోగంచేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి పశువుల దావఖాన సిబ్బంది ఎల్ ఎస్ ఏ రియాజ్. ఓఎస్ రియాజ్, గోపాలమిత్ర చిరుమర్తి వెంకన్న, సెలకంటి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# వారసత్వం ఎర్రజెండాదే

### నేటి నుంచి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : నేటి నుండి ఈ నెల 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రకటించారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ వన్, టూ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949లో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఆనాడు భూస్వామ్యులకు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం జరిగిందని అందులో అన్ని కులాల వారు పాలు పంచుకున్నారన్నారు. కానీ కొన్ని పార్టీలు దానిని మతం రంగు పూసి చిత్రీకరిస్తున్నారని వాస్తవానికి వారోత్సవాలు చేసుకునే వారసత్వం ఎర్రజెండాకు మాత్రమే ఉందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఊరు ఊరు వాడవాడలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈనెల 11న మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో అమరవీరుల కుటుంబాలకు సన్మానించనున్నట్లు తెలిపారు. దీనికి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నట్లు తెలిపారు. ఈనెల 17న నల్గొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ నిర్వహిస్తామని ఈ సభకు పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్ హాజరవుతున్నట్టు చెప్పారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు పెద్ద ఎత్తున హాజరై వారోత్సవాలను జయప్రదం చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గ్రామాలలో వాడలలో ఇంటింటికి సిపిఎం అనే పేరుతో అధ్యయన యాత్రలు చేపడుతున్నామని అందులో వచ్చిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం అధికారులపై ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేనున్నట్లు తెలిపారు. కార్యకర్తలు నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేయాలన్నారు.

కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ రవినాయక్, అయూబ్, వన్ టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావాండ్ల పాండు,

లక్ష్మీనారాయణ సత్యనారాయణ రావు, గోవర్ధన, ఊర్మిళ, అరుణ, కరిమునిసా, కోడిరెక్క మల్లయ్య, రామచంద్ర, ఏసు, రామారావు, పల్లా బిక్షం, కుంచం లింగయ్య పాల్గొన్నారు.

## పామాయిల్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి



సత్తుపల్లి , అక్షిత న్యూస్: పామాయిల్ కార్మికులు సత్తుపల్లి మండల స్థాయి జనరల్ బాడీ సమావేశం ఆదివారం సిద్ధారం గ్రామంలో రేగుల కొర్రాజులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో పామాయిల్ పంట విస్తారంగా పండుతుంది అన్నారు. ఈ పంట పండించే రైతులకు, ఫ్యాక్టరీ యాజమాన్యాలకు ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుందన్నారు. పామాయిల్ తోటలో పనిచేసే కార్మికులకు మాత్రం నేటికీ గుర్తింపు రాలేదన్నారు. పాలకులు మారిన పామాయిల్ కార్మికుల బ్రతుకులు రోజురోజుకు దిగజారుతున్నాయి. ఈ దేశానికి రైతు వెన్నుముక అన్నమాట ఎంత వాస్తవమో రైతు పండించే పంటలకు గిట్టుబాటు ధర కావాలి అని అడగటం ఎంత న్యాయమో పామాయిల్ తోటలో పనిచేసే కార్మికులకు గుర్తింపు కావాలని అడగటంలో తప్పు లేదన్నారు. గెలలు నరికే కార్మికులు పామాయిల్ చెట్లు ఎక్కే సమయంలో పాములు,జెర్రీలు తేళ్ల కాటుకు అనారోగ్యం పాలవుతున్నారు. మరో ప్రక్క మట్టలు, గెలలకు ఉండే పొదునైన ముళ్ళు కాళ్లు, చేతులు, ఒంటిమీద పడి సెప్టికైయి పనికి దూరంగా ఇంటికే పరిమితం అవుతున్నారని అన్నారు. పామ్ ఆయిల్ గెలలు నరికే కార్మికుల సమస్యలను ఫ్యాక్టరీ యాజమాన్యం, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం జోక్యం చేసుకొని పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కరించని ఎడల పామాయిల్ కార్మికులు ఐక్య పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడు బొడ్డు వెంకటేశ్వరరావు, కార్యదర్శి రేగుల కుర్రాజులు, ఉపాధ్యక్షుడు వాసం కిషోర్, సహాయ కార్యదర్శి తడికమళ్ళ అర్జున్, కోశాధికారి తోటకూర రాజు వీరితోపాటు ఆరుగురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ యలగం కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కమిటీ సభ్యులు ఎలగం రాములు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో ఘనంగా కాళోజీ 111వ జయంతి...

### ప్రజా కవిని స్మరించుకుని నివాళులర్పించిన గీతం ఉన్నతాధికారులు సిబ్బంది విద్యార్థులు





పటాన్చెరు అక్షిత ప్రతినిధి. తెలంగాణ కవి,రచయిత,స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ కాళోజీ నారాయణరావు 111వ జయంతిని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం,హైదరాబాదులోని స్టూడెంట్ లైఫ్ విభాగం వారు మంగళవారం ఘనంగా నిర్వహించారు .ప్రొఫెసర్ కాళోజీ నారాయణరావు (9 సెప్టెంబర్ 1914 13 నవంబర్ 2002) ప్రజా కవిగా ప్రసిద్ధి చెందారు. తన రచనల ద్వారా సామాజిక స్పృహను పెంపొందించడంతో పాటు మానవ విలువలను ప్రతిబింబించిన ప్రముఖ సాహిత్యవేత్త.ఆయన అపార కృషికి గుర్తింపుగా,1992లో కాళోజీకి పద్మవిభూషణ్ అవార్డును ఇచ్చి కేంద్ర ప్రభుత్వం సత్కరించగా,ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.ఈ సందర్భంగా,గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు పుష్పగుచ్ఛాలు అర్పించి,కాళోజీ శాశ్వత వారసత్వాన్ని గుర్తుచేసుకున్నారు.వెరపులేని రచయితగా,స్వాతంత్ర్య సమరయోధుడిగా,సామాన్య ప్రజల గొంతుకగా ఆయన పాత్రను ప్రోవీసీ కొనియాడారు.కాళోజీ రచనలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని, తెలంగాణ సాంస్కృతిక గుర్తింపునకు చిహ్నంగా ఉన్నాయన్నారు.గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్,బోధన,బోధనేతర సిబ్బందితో పాటు పలువురు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజా కవికి ఘన నివాళులు అర్పించారు.తెలంగాణ యొక్క గొప్ప సాహిత్య, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటం,ప్రోత్సహించడం పట్ల గీతం నిబద్ధతను ఈ స్మారక కార్యక్రమం ప్రతిబింబించడంతో పాటు విద్యార్థులలో సామాజిక బాధ్యత విలువలను కూడా పెంపొందిస్తోంది.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## రైతులకు యూరియా సప్లై చేయడంలో

# కాంగ్రెస్ పార్టీ విఫలం

**కేంద్ర ప్రభుత్వం సరిపడా యూరియా ఇచ్చిన సప్లై చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనం.**



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి** రాష్ట్రంలో అధికారంలో ఉండి, ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం సిగ్గుచేటు. గత 11 ఏండ్లుగా ఎప్పుడూ లేని యూరియా కొరత, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కృతిమంగా కోరత సృష్టించి రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని, ఈ వర్షా కాలనికి సంబంధించి గత ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు కేంద్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించినా, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుగానే యూరియా కోరుత ఉందని రైతులకు తప్పుడు సమాచారం ఇచ్చి, కృతిమంగా యూరియా కోరత సృష్టించి, దళారులకు లబ్దిచేకూరే విధంగా చేసి, కేంద్ర ప్రభుత్వంపై విషప్రచారం చేస్తుందని బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు బీజేపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు.

కేంద్ర ప్రభుత్వం పంటల సాగుకు ముందే రాష్ట్ర ప్రభుత్వం అడిగిన వెంటనే ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్రానికి కావలిసిన యూరియా సప్లై చేసిందని తెలిపారు. గతంలోని బఫర్ స్టాక్ 2.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్ర ప్రభుత్వం వద్ద స్టాక్ ఉంది. దాంతో పాటు సెప్టెంబర్ వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందించిందని, సీజన్ ప్రారంభంలో రాష్ట్ర ప్రభుత్వం 9.80లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 8.30 లక్షల మెట్రిక్ టన్నుల ఇస్తామని చెప్పడం జరిగింది. దాని ప్రకారం గత స్టాక్ కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు పంపించిన స్టాక్ ప్రకారం 8 లక్షల పైగా మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి, కేంద్రం పంపించడం జరిగింది. ఇంకా 80 నుంచి 90 వేల మెట్రిక్ టన్నుల యూరియా రేకులల్లో కేంద్రం నుంచి పంపిస్తున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ నరేంద్ర మోదీ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ నాయకుల నరేంద్ర మోదీ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము. రాష్ట్రంలో అధికారంలో ఉండి, రైతులకు యూరియా అందించలేమని కాంగ్రెస్ పార్టీ నాయకులే చెప్పడం వారి చేతకాని తనానికి నిదర్శనమని అన్నారు. ఒక్క వైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సరిపడా యూరియా ఉందని రైతులు అధైర్యపడవద్దని చెప్పుకుంటే, మరోవైపు హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం కేంద్ర ప్రభుత్వంపై బట్ట కాల్చి మీదా ఎయ్యేలే అని రోడ్డు ఎక్కి నిరసనలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు యూరియా ఇవ్వాలేమని బాహాటంగా చెప్పుతున్నారని హాస్యం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మేము హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన వాళ్లమని గర్వంగా చెప్పుకునేలా చేస్తానని చెప్పిన పొన్నం ప్రభాకర్ ఇప్పుడు బాహాటంగా మాకు రైతులకు యూరియా అందించడం చాతనైతలేదని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర మంత్రిగా ఉండి హుస్నాబాద్ నియోజకవర్గానికి సరిపడా యూరియా సప్లై చేయడంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వైఫల్యం చెందారని విమర్శించారు. ఒక్క వైపు హుస్నాబాద్ పట్టణంలో రైతులు పర్టిలైజర్ దుకాణాల వద్ద ఎండలో క్యూలో నిలబడి, తిండి లేకా తిప్పలపడుతుంటే, ఎండకు సోమ్మసిల్లి పోతుంటే, మరోవైపు కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపి, వ్యవసాయ మార్కెట్లో చికెన్ కూరతో పరమాన్నాలు తింటూ కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్రలు పన్నుతున్నారని అన్నారు. 45 %నెస్త్ర%ల యూరియాబస్తా అసలు ధర రూ 2503,రైతు చెల్లించే ధర దాదాపుగా రూ.267, కేంద్ర ప్రభుత్వం భరించే సబ్సిడీ రూ. 2236, 50 కేజీల %ణూ్రా% బస్తా అసలు ధర రూ 3771,రైతు చెల్లించే ధర దాదాపుగా రూ. 1311, కేంద్ర ప్రభుత్వం భరించే సబ్సిడీ రూ. 2422,ఒక పంటకు ఒక ఎకరానికి దాదాపుగా 2 యూరియా 2 %ణూ్రా% బస్తాలు అవసరం పడ్తయి. కేంద్రం సబ్సిడీ రూ. 9316,

ఒక సంవత్సరానికి రెండు పంటలకు 4 యూరియా , 4 %ణూ్రా% బస్తాలు అక్కర పడతాయి.కేంద్రం సబ్సిడీ - రూ. 18631, ఎరువులకు సంబంధించి ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి 76 వేల కోట్ల రూపాయల ఎరువుల సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం భరించి, రైతుల కష్టాలను తీర్చి, రైతులకు నరేంద్ర మోదీ పెద్ధన్న పాత్ర పోషిస్తున్నారని కోనియాడారు. ఏడాదికి ప్రతి రైతుకి రూ. 6000/- కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులను ఆదుకుంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే రైతుల్లో గందరగోళం సృష్టించకుండా, యూరియా సప్లై సజావుగా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారీ కార్యదర్శులు బొప్పి శెట్టి సాయిరాం, కోశాధికారి బుర్ర రాజు, బీజేపీ సీనియర్ నాయకులు తోట సమ్మయ్య, పోలోజు రవీందర్ వరియోగుల అనంతస్వామి నారోజు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి పై పీడీ యాక్ట్




**వరంగల్,అక్షిత బ్యూరో:** నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై వరంగల్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులతో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయించిన మెహదీపట్నం ప్రాంతానికి చెందిన ముద్దంగుల ఆదిత్య పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను పరకాల ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్ నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితులతో కలసి ఒక ముఠా ఏర్పడి.. కాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ డబ్బుకు కొనుగోలు చేయడం తో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తూ పరకాల పోలీసులకు గత జూన్ 6 తారీఖున నిందితుడిని అరెస్ట్ చేశారు. ముఠా నుండి పోలీసులు సుమారు 63లక్షల622 వేల రూపాయల విలువ గల నకిలీ విత్తనాలు, పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.నిందితుడుపై గతంలోను నిందితుడిపై మట్టెవాడ పోలీస్ స్టేషన్ మూడు కేసులు, పరకాల పోలీస్ ఒక కేసు నమోదు కాబడ్డాయి. ఎవరైనా రైతన్నలను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పురుగు మందులను విక్రయిస్తే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## గ్రంథాలయ చైర్మన్ హాఫీజ్ ఖాన్‌ను సన్మానించిన సమద్



**నార్కట్ పల్లి,అక్షిత ప్రతినిధి, సెప్టెంబర్ 09 :** నల్లగొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్ ను నార్కట్ పల్లి మజీద్ కమిటీ సభ్యుడు షేక్ సమద్ ఆధ్వర్యంలో మంగళవారం వారినిశాలువాతో ఘనంగా సన్మానించినారు. చైర్మన్ నల్గొండకు బయలుదేరే మార్గ మధ్యలో నార్కట్ పల్లి మసీదులో నమాజ్ పూర్తి చేసుకొని అనంతరం సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు ఇమామ్ మతిన్, కరీం ఖాన్, రహీం అలీ, యాసిన్ ఖాన్,ఖలీమ్, పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కొత్త కురుమ శివకుమార్



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్ష పదవి సంవత్సరం పోటీ చేస్తున్న శుభ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ను వారి నివాసంలో మంగళవారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ఇంచార్జ్, , కొత్త కురుమ శివకుమార్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాడుగుల జంగన్న, ఎలమందారావు భాను, రవి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి

**డబుల్ రోడ్డు పనులను ప్రారంభించాలి**

**సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్**



**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ అన్నారు. అడ్డగూడూరు మండల కేంద్రంలో తెలంగాణ తల్లి చౌరస్తాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ.. శాలిగౌరారం మండలం గురుజాల నుండి అడ్డగుడూర్ మండల చౌళ్ల రామారం వరకు డబుల్ రోడ్డు పనులను ప్రారంభించాలన్నారు. మండల కేంద్రం ప్రధాన రహదారి నుంచి అనేక వాహనాలు వందలాది మంది నిత్యం ప్రయాణం చేసే రహదారిని ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు సొంత మండలం అయిన కూడా డబుల్ రోడ్డు పనులు ఎందుకు ఆలస్యమే అవుతుందో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి అన్నారు.

తక్షణమే రోడ్డు పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రం చుట్టూ ఉన్న లింక్ రోడ్డులను పూర్తి చేస్తానని ఎన్నికల హామీల్లో హామీ ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటి వరకు దాని ఊసే లేకుండా పోయింది అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధి కారులు రోడ్ పనులను జరిగే విధంగా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ మండల కార్యదర్శి వళ్ళంబట్ల శ్రీనివాసరావు,

సీపీఎం లక్ష్మీదేవి కాల్వ గ్రామ శాఖ కార్యదర్శి బండి నర్సింహా స్వామి,ఆకుల సోమల్లు,మామిడ్ల నర్సయ్య,నాగయ్య, భద్రయ్య,సతీష్, సోమయ్య, యాదగిరి, యాకుబ్,తదితరులు పాల్గొన్నారు.

## కె ఆర్ ఆర్‌లో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



కోదాడ అక్షిత ప్రతినిధి కె.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పద్మ విభూషణ్, ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి, తెలుగు ఉపన్యాసకులు వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలోని సామాన్య ప్రజలు సమస్యలను ఎదుర్కొని ధైర్యంగా జీవించడానికి ప్రేరణ కల్పించిన మహోన్నత వ్యక్తి కాళోజి అని, ప్రాంతేతరుడు దోపిడీ చేస్తే పొలిమేర దాకా తన్ని తరుముతామని, ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాణంతోనే పాతరేస్తామని, దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. తెలంగాణ కష్టాలను కవిత్వం గా మార్చి, సరళమైన భాషకు పట్టం కట్టి, తన అక్షరాలతో సామాన్యులకు పట్టం కట్టినవాడు కాలోజీ అన్నారు. అక్షరం మనిషిని బానిసత్వం వైపు కాకుండా విముక్తి వైపు తీసుకెళ్తుందని రమణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది ఆర్.పిచ్చి రెడ్డి, జి.యాదగిరి, వి. బల భీమారావు, ఆర్. రమేష్,పి.రాజేష్, ఎం. రత్నకుమారి, జి .వెంకన్న, కె. రామరాజు, జి. రవి కిరణ్, కే .సతీష్, జి. నాగరాజు, పి. తిరుమల, ఈ.నరసింహారెడ్డి, ఎస్.గోపికృష్ణ, ఎస్.కె. ముస్తఫా, ఎస్. కే. ఆరిఫ్, ఎన్. జ్యోతిలక్ష్మి, ఆర్. చంద్రశేఖర్, ఎస్.వెంకటేశ్వర చారి, టి.మమత, డి .ఎస్. రావులతో పాటుగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వర్త్యవత్ రాజు నాయక్ జన్మదిన వేడుకలు





ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం నంది వనపర్తి మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజు నాయక్ జన్మదిన వేడుకలు ఆయన కార్యాలయంలో పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాచారం బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్నాటి రమేష్, యాచారం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాచ్చ భాష, బిఆర్ఎస్వి నాయకులు ప్రవీణ్ బొట్టు నాయక్, యాచారం మండల టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ సర్పంచ్ రాజు నాయక్ నంది వనపర్తి గ్రామంలో పేదలకు ఎలాంటి ఆపద వచ్చినా ముందుంటారని కష్టాల్లో ఉన్న ప్రజలను ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో యూకేజీ విద్యార్థిని కొట్టిన టీచర్

### సామాజిక మాధ్యమాల్లో దుమారం రేపిన సంఘటన

### పాఠశాల పైన చర్యలు తీసుకోవాలంటున్న విద్యార్థి సంఘాలుభవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తాం యాజమాన్యం








వరంగల్, అక్షిత బ్యూరో: వరంగల్ జిల్లాలో సోమవారం ఓ ప్రైవేటు పాఠశాలలో యూకేజీ చదువుతున్న విద్యార్థి పట్ల ఉపాధ్యాయుడు చేయి చేసుకోవడం సామాజిక మాధ్యమాల్లో కలకలం రేపింది. వరంగల్ నగరంలో దేశాయిపేట రోడ్డు లో ఉన్న ఓయాసిస్ ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్లో యూకేజీ చదువుతున్న ఓ విద్యార్థి పై టీచర్ సక్రమంగా చదవడం లేదని ఎన్నిసార్లు చెప్పినా వినడం లేదని విద్యార్థిని కోట్టినట్లు సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించింది. ఇదే విషయమై పాఠశాల ముందు విద్యార్థి సంఘాలు పాఠశాల తీరు పైన ఉపాధ్యాయుల తీరు పైన తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ మంగళవారం ధర్నా నిర్వహించారు. గతంలో కూడా పాఠశాల లో ఇటువంటి సంఘటనలు చోటుచేసుకున్నాయని ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా ఉండాలంటే పాఠశాల యాజమాన్యం పైన కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖ స్పందించాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సుమోటోగా తీసుకోవాలని విద్యార్థి సంఘాలు ధ్వజమెత్తాయి.

ఈ సంఘటన పైన పాఠశాల వ్యవస్థాపక నిర్వాహకులు డా, జన్ను పరంజ్యోతిని వివరణ కోరగా తనకు విషయం ఆలస్యంగా తెలిసిందని వెంటనే టీచర్ ను మందలించానని వారి తల్లిదండ్రులతో కూడా మాట్లాడి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడథామని, తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అంటే తమకు ద్వేష భావాలు ఎందుకు ఉంటాయని వారి ఎదుగుదల వారి భవిష్యత్తు తీర్చిదిద్దేందుకురకే తాము పనిచేస్తున్నామని కాకపోతే తమపై కావాలని పనిగట్టుకుని ఉద్దేశపూర్వకంగా కొంతమంది ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల సంఘం నాయకులు స్పందిస్తూ ఇటువంటి సంఘటన దురదృష్టమని రెండు పక్కల దీనిని ఆలోచించి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం జాగ్రత్త పడతామని ఆడెపు వెంకటేశ్వర్లు అక్షిత దినపత్రికకు తెలిపారు.

ఈ సంఘటనపై స్థానిక ఇంతిజారుగంజ్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ ఎం , ఏ.శు కుర్ ను చరవాణి ద్వారా సమాచారం అడగగా పాఠశాల ముందు నిరసన, ధర్నా జరుగుతున్నదనీ సమాచారం మేరకు అక్కడికి వెళ్ళామని విషయాలను రెండు పక్కల తెలుసుకొని విద్యార్థి తల్లిదండ్రులు లిఖిత పూర్వకంగా పాఠశాల పైన తమకు ఎలాంటి ఫిర్యాదు లేదని తాము ఫిర్యాదు చేయబడును లేదని జరిగిన సంఘటన పట్ల యాజమాన్యంతో మాట్లాడి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండేలా చూడాలని రాసి ఇచ్చారని ఇన్స్పెక్టర్ తెలిపారు. ఏది ఏమైనా ఇటువంటి సంఘటనలు జరగకుండా మూగ విద్యార్థి అన్ని సక్రమంగా ఉండే విద్యార్థుల మధ్య ఉండడం మిగతా విద్యార్థులకు మూగ విద్యార్థికి వ్యత్యాసం ఉంటుందని పాఠశాలలో చేరే సమయంలో అప్పటి పరిస్థితులు వేరుగా ఉంటాయని చేరాక ఇటువంటి సంఘటనలు జరగడం బాధాకరం చెప్పుకోలేని మూగ విద్యార్థిని కొట్టడం కూడా విచారకరమే ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకొని చిన్న పిల్లల పైన ఇటువంటి దుస్సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడాలని పిల్లల తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

# తెలుగు పదం నుండి పుట్టిందే తెలంగాణా






తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి: తెలుగు పదం నుంచే తెలంగాణ పదం జీవం పోసుకుందని ఎన్నో చారిత్రక ఆధారాలు ఉన్నాయని తెలుగు అధ్యాపకులు షేక్ చాంద్ మరియు ఇందిర అన్నారు. ప్రజాకవి పద్మ విభూషణ్ కాలోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మంగళవారం తెలంగాణ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి శాంతయ్య హాజరయ్యారు. కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులందరూ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ సెప్టెంబర్ 9 కాళోజి నారాయణరావు జయంతికి గుర్తింపునిస్తూ తెలంగాణ భాష దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని ఈ సందర్భంగా నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంద న్నారు. ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి దోహదపడిన వారిలో గిడుగు రామ్మూర్తి కంటే కాలోజి నారాయణరావు ముందటివారు. కానీ తెలుగు భాషాభివృద్ధికి కాలోజీ చేసిన సేవలు ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాతే వెలుగు లోకి వచ్చాయన్నారు. తెలంగాణ తెలుగు భాషా దినోత్సవంగా తెలుగు అధ్యాపకులు మాట్లాడుతూ తెలంగాణలో అక్షర జ్యోతిని వ్యాప్తి చేయాలనే ఆకాంక్షతో ఆంధ్ర సారస్వత పరిషత్ స్థాపించిన వారిలో కాళోజి ప్రముఖులు అన్నారు. తెలుగు భాష అస్తిత్వం కోసం తెలంగాణ వైతాళికుడు కాళోజి నారాయణరావు తన రచనల ద్వారా ఎంతో శ్రమించారు అన్నారు. అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు.... ఏ పాటి వాడొ చూడు. పెట్టుకునే టోపి కాదు... పెట్టిన టోపీ చూడు అంటూ తూటాల్లాంటి మాటలతో గుండెల్లో గుచ్చుకునే కాళోజి కవితల గురించి ఎన్నిసార్లు చెప్పినా తక్కువే.. కాళోజీ ఒక కళాశాల. వాడుక భాషలోని మాధుర్యాన్ని చాటి చెప్పి అవినీతిని అక్షరాలతో బద్దలు కొట్టిన మహానుభావుడు కాలోజీ అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు అవదానం నాటికలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వైస్ ప్రిన్సిపల్ క్రాంతి కిరణ్ రెడ్డి, జమీల బేగం, వనిత రెడ్డి, మోహన్, సంగీత, స్వాతి, ఇందిరా, ఎస్.కె చాంద్, సురేష్ కుమార్, భరత్ చారి, జగన్ నాయక్, యాకూబ్ పాషా, లక్ష్మయ్య, సుల్తానా బేగం, రాజు, ప్రభాకర్, వెంకటయ్య, జోసఫ్, యాకయ్య, శ్రీనివాస్, వీరమల్లు, చైతన్య, పద్మ, జ్ఞానేశ్వరి తదితర అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం లేనట్టేనా

**పథకం ప్రారంభిస్తున్నట్లు ఊదరగొట్టిన ఎమ్మెల్యేలు,మంత్రులు**

**ఆశగా ఎదురుచూసిన యువతకు నిరాశే మిగిలింది**

**ఎన్నికల హామీల్లో, ప్రకటించిన పథకాలకు దిక్కులేదు, కొత్త పథకాలు ఆశ చూపి ఎన్నికల్లో లబ్ధి పొందే యోచన, ప్రకటనలకే పథకాలు పరిమితమయ్యాయి**




**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రకటనలకు, హోర్డింగ్లకు, వార్త ప్రచారం కోసమే ప్రభుత్వాలు పనిచేస్తున్నట్లు కనిపిస్తున్నదని పొదగాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు. రాజీవ్ యువ వికాసంపై రాష్ట్ర ప్రభుత్వం ఊరించి ఉసురుమనిపించింది తెలంగాణ ఆవిర్భావం' ఉనోత్సవం రోజున మంత్రుల చేతుల మీదుగా లబ్దిదారులకు ఈ పథకం మంజూరు పత్రాలను అందజేసేందుకు ఏర్పాట్లు చేసినా చివరి నిముషంలో ఈ ప్రయత్నాన్ని మానుకోవడం. గమనార్హం. ఈ పథకానికి భారీ సంఖ్యలో దరఖాస్తులు రావడం ప్రభుత్వం వెనకడుగు వేయడానికి ప్రధాన కారణంగా తెలుస్తుందిగా దరఖాస్తులు వడపోతలో అవర్థులు లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. అయితే అవర్వులు ఎంపికే ఎక్కువగా జరుగుతోందన్న విమర్శలు, ఆరోపణం నేపథ్యంలో మరింత లోతంగా క్షుణ్ణంగా పరపోతలను నిర్వహించిన తరువాతే అరుగుల జాబితా సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అదికారులను అదేశించారు. అయితే ఎప్పుడు అమలు చేయాలన్నది మాత్రం ఇప్పటి వరకు ఆదేశాలు.. మార్గదర్శకాలు రాకపోవడంతో, ఈ పథకం అమలవుతుందా లేదా అన్నది ఇప్పుడు ?? ప్రశ్నార్థకంగా మారింది.

**16.23 లక్షల మంది దరఖాస్తులు**

అర్హులైన యువతకు స్వయం ఉపాధి కల్పన కోసం పబ్సిడీపై రణాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని




ప్రకటించింది. ఇప్పిడికి రుణాల ప్రక్రియను నాలుగు విభాగాలుగా విభజించింది. రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు రుణాలను అందించేలా పథకాన్ని రూపొంచింది. రూ.50 వేల యూనిట్ కు పూర్తి సబ్సిడీగా నిర్ణయించింది. రూ.50,001 నుంచి ఒక లక్ష రూపాయల యూనిలకు 90 శాతం సబ్సిడీ 1,00,001 నుంచి రూ.2 లక్షల వరకు 80శాతం, రూ.2.00,001 నుంచి రూ.4 లక్షల వరకు 70శాతం సబ్సిడీపై రుణాలు ఇచ్చేలా మార్గదర్శకాలను పేర్కొన్న రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షలు ఎంపిక చేసి, స్వయం ఉపాధి కల్పించాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించుకోగా... అందనాలకు మించి 16.23 లక్షల మంది దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. దీనితో పథకం అమలుపై ముందుకెళ్తే విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తే అవకాశం కనిపించడంతో ప్రభుత్వం వెనకడుగు వేసింది. వాస్తవానికి 1.5 లక్షల యూనిట్లు సేటాయించాలని నిర్ణయించగా ఏకంగా 3.01 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఎస్సీలకు 1:44 లక్షల యూనిట్లు ఉంటే 3.92 లక్షలు, ఎస్టీలకు 91 వేల యూనిట్లకు 183 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇక ఈజీసీలకు 51 వేల యూనిట్లు ఉంటే.. 37 వేల దరఖాస్తులే వచ్చాయి: క్రైస్తవులకు 5 వేల యూనిట్లు ఉంటే 4.604 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే పూర్తి చేయని ప్రభుత్వం యువ వికాసం కోసం రాజీవ్ యువ వికాసం ప్రవేశపెట్టి అమలు చేస్తామన్న సమయం సంవత్సరం దాటిన దాని ఊసు ఎత్తకపోవడంపై సర్వత్ర విమర్శలు తలెత్తుతున్నాయి. గత ప్రభుత్వం దళిత బంధు పేరిట కేటాయించిన నిధులు కూడా జమ చేసినప్పటికీ లబ్ధిదారులకు అందించకపోవడం. కేవలం ప్రకటనలకు మాత్రమే ఈ ప్రభుత్వం పనిచేస్తున్నట్లుగా కనిపిస్తుందని ఆచరణలో సాధ్యమయ్యే ప్రకటనలు చేస్తే ప్రజలకు ఉపయోగపడుతుంది తప్ప ఆడంబరాలకు పోయి అబద్ధాలు చెబితే మూల్యం చెల్లించుకోక తప్పదని పథకాలకు దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్న లబ్ధిదారులు వాపోతున్నారు.

# రికార్డ్ స్థాయిలో పట్నం జెఆర్ ఫ్రెండ్స్ గణేష్ లడ్డూ

**వేలం పాట**

**గణేష్ లడ్డూ వేలం పాటలో 8.50 లక్షలు పలికి లడ్డు దక్కించుకున్న ఆదిభట్ల మాజీ కోఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్**

**పల్లె గోపాల్ గౌడ్ ను అభినందించి, శాలువాతో సన్మానం చేసిన జెఆర్ ఫ్రెండ్స్**

**వినాయకుని ఆశీస్సులు ఇబ్రహీంపట్నం ప్రజల మీద ఉండాలి**

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పల్లె గోపాల్ గౌడ్**



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:** ఇబ్రహీంపట్నం జూనియర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి వినాయక నవరాత్రి లు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించి, అనంతరం నిమజ్జన కార్యక్రమం చేపట్టిన సందర్భంగా ఆ మహాదేవదేవుని దర్శించుకుని లడ్డు వేలం పాటలో పాల్గొన్న ఆదిభట్ల గ్రామ మాజీ ఉప సర్పంచ్, మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్ ఎంతో ఉత్కంఠంగా సాగిన వేలంపాటలో గణేష్ లడ్డూ ప్రసాదాన్ని 8.50 లక్షలకు కైవసం చేసుకున్నారు . ఈ సందర్భంగా పల్లె గోపాల్ గౌడ్ మాట్లాడుతూ మహాదేవదేవుని దీవెనలు ఎల్లప్పుడూ అందరి పైన ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుడిని కోరుకున్నానని, ప్రజలు ఎప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ మహాదేవదేవుని ప్రార్థించాలని తెలియజేశారు.. ఈ ప్రసాదం నేను స్వీకరించినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉన్నది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఫ్రెండ్స్, ఇబ్రహీంపట్నం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను సాధించాలి



**సూర్యాపేట టౌన్, సెప్టెంబర్, 09 అక్షిత న్యూస్:** మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా పరిషత్ సీ ఈవో వి. వి అప్పారావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కాళోజి నారాయణ రావు 111 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటు న్నామని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. సాంస్కృతికంగా, భాషాపరంగా పాత్ర ఎంతో ఉన్నదని, నిజాం వ్యతిరేక ఉద్యమంలో, యూనివర్సిటీ విద్యార్థులకు అనుకూలంగా అనేక పోరాటాలు చేశారని, స్వాతంత్ర ఉద్యమంలో సైతం కీలకంగా వ్యవహరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహులు, డిపిఓ యాదగిరి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్ నాయక్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి దయానంద రాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం

**భువనగిరి -చిట్యాల ప్రధాన రహదారిలో ఉన్న గుంతలను తక్షణమే పూడ్చాలి**

**వెంటనే నాలుగు లైన్లు రోడ్డుగా మార్చాలి**

**సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం**

**సిపిఎం ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి** చిట్యాల-భువనగిరి ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ప్రజల ప్రాణాలు తీస్తున్న ప్రభుత్వం యంత్రాంగం పట్టించుకోవడంలేదని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో తుమ్మలగూడెం సమీపంలో భువనగిరి ప్రధాన రోడ్డును పరిశీలన చేసి గుంతల మయంగా మారిన రోడ్డు వద్ద మండల నాయకత్వంతో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం వేలాది అంతర్రాష్ట్ర వాహనాలు నడిచే ఈ ప్రధాన రోడ్డు సింగిల్ రోడ్డు కావడంతో రోడ్డు మొత్తం అత్యంత ప్రమాదకరంగా మారి గుంతల మయం అయ్యి నిత్యం ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు పోతున్నవని అన్నారు. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన రోడ్డు దుస్థితి మారడం లేదని పెద్ద పెద్ద అగాధాలుగా కనిపిస్తున్న ఈ రోడ్డు గుంతలను చూసి కనీసం ఆర్ అండ్ బి అధికారులు తాత్కాలికమైన మరమ్మత్తులు కూడా చేయడం లేకపోవడం ప్రభుత్వ పనితనానికి నిదర్శనం అని అన్నారు. రాత్రివేళ ద్విచక్ర వాహనాలు రావాలంటే భయాందోళన గురికావాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాలుగు రోడ్లుగా మంజూరు చేస్తామని చెప్పిన ప్రభుత్వ హామీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి కాలేదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నాలుగు రోడ్లుగా మార్చి తక్షణం ప్రమాదకరంగా మారిన గుంతలను వెంటనే పూడ్చాలని ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలీ, ఎండీ రషీద్,గౌరిగే సోములు, పులి బిక్షం, గన్నెబోయిన శ్రీనివాస్, శానాగొండ వెంకటేశ్వర్లు, జనపాల లక్ష్మణ్,గుండాల ప్రసాద్,పావిరాల మత్స్యగిరి, అప్పం సురేందర్, కంటేశ్వర్ రమేష్, ఆముద ఆంజనేయులు, గుణగంటి మల్లేశం, జల్లెల మల్లేశం, గట్టు జ్యోతిబసు, గట్టు నర్సయ్య,జనపాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల పోటీలో సిపిఐ

## ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి బానుప్రసాద్




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్ట్ పార్టీ పోటీలో ఉంటుంది అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి బాను ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం సిపిఐ మండల కౌన్సిల్ మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం ను కర్నాటి కృష్ణయ్య భవనం నందు కామ్రేడ్ బాగం నరసింహారావు అధ్యక్షులు గా నిర్వహించారు.ఈ సందర్భంగా అయినా మాట్లాడా రు.కార్మిక కర్షక కష్టజీవుల పక్షాన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ అనగారిన వర్గాల పక్షాన పోరాడేది ఎర్రజెండా అని అన్నారు. అధికారంలో ఉన్న లేకున్నా నిరంతరం ప్రజల పక్షాన నిలబడేది కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ శ్రేణులు తగు రీతిలో సమాయత్తం కావలని కోరారు. జిల్లా పార్టీ నిర్ణయం మేరకు పొత్తులు ఉంటాయని తెలిపారు. బీసీ రిజర్వేషన్ రాకుండా తమ రాజకీయ అవకాశవాదంతో కేంద్ర ప్రభుత్వం మోకలడ్డుతు ఒదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు శాసనసభలో బిల్లు ఆమోదించిన రాజ్యాంగ సంస్థలను తమ జేబు సంస్థలతో వాడుకుంటూ బిల్లు ఆమోదం కాకుండా అడ్డుకుం టుందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవకతవకలపై విచారణ జరిపిన పిసిగోష్ నివేదిక బిఆర్ఎస్ అవినీతిని చర్యలు తీసుకునే అవకాశం ఉన్న మరింత పారదర్శకత కోసం సిబిఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం కోరడం స్వాగతించా ల్సిన విషయం అని అన్నారు. రైతులు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని అభాసపాలు చేయాలని లాలూచీ  రాజకీయాలను మానుకోవాలని. రాష్ట్రానికి సరిపడా యూరియా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వర రావు మండల సహాయ కార్యదర్శులు మల్లెబోయిన ఉపేందర్ మాళ్లోతు అయోధ్య జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు మండల నాయకులు పాలపాటి ఆశోక్ చావా గణపతి రాయల మాధవ్ రావు పొలంపల్లి నారయణ ఆలేటి మహేష్ మేకల పుల్లయ్య కుంచం బిక్షం బాలిన కృష్ణంరాజు ఆనంతు పుల్లయ్య పాలకుర్తి తిరపతిరావ కాశయ్య బాలిన నారయణ చిలివేరు రేణుబాబు వల్లాల కృష్ణ బాలేబోయిన వేంకన్న చేన్నబోయిన మల్లయ్య తమ్మిశేట్టి మమతా తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ జీవితం తెలంగాణకు త్యాగం

## ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** "పుట్టుక నీది చావు నీది, బ్రతకంతా దేశానిది "అని చాటి చెప్పడమే కాకుండా, తన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేసిన "ప్రజాకవి" కాళోజీ నారాయణరావు మహనీయుడని  ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి ,నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి అన్నారు. కాళోజి నారాయణరావు 111వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కాళోజి నారాయణ రావు చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తన రచనల ద్వారా నిజాం నిరంకుశ పాలనను, దమన నీతిని ఎండగట్టారని, నిజాం రజాకార్ పాలనకు  వ్యతిరేకంగా పోరాడిన స్వతంత్ర సమరయోధుడు అని కొనియాడారు. అలాంటి మహానుభావుడి జన్మదినాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాష దినోత్సవం గా నిర్వహించడం సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, ఆయా విభాగాల అధిపతులు, సిబ్బంది హాజరయ్యారు.

# బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బూర నర్సయ్య గౌడ్ నియామకం

## నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన బిజెపి శ్రేణులు



**ఇబ్రహీంపట్నం,అక్షిత ప్రతినిధి:** భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడిగా  నియామకం అయ్యారు. బూర నర్సయ్య గౌడ్ నియామకం పట్ల  భువనగిరి బిజెపి పార్టీ శ్రేణులు హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ భువనగిరి బిజెపి పార్టీ శ్రేణులకు ఎల్లవేళలా వెన్నంటే ఉంటూ కార్యకర్తలను, నాయకులను ఉత్సాహ పరుస్తూ, బిజెపి పార్టీ బలపడేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో బిజెపి పార్టీ గెలుపునకు సంసిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# తొలితరం నేత కాళోజీ



**గుండ్లపల్లి, అక్షిత న్యూస్ :** ప్రజాకవి కాళోజీ నారాయణరావు 111వ జయంతి, గుండ్లపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కామేపల్లిలో ఘనంగా జరిగింది .తొలితరం తెలంగాణ ఉద్యమ నాయకుడైన కాళోజీ నేటి తరానికి ఆదర్శ ప్రాయుడని ఇంచార్జీ ప్రధానోపాధ్యా యులు సుధాకర్ అన్నారు. అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడు ఆయన అన్నారని , పుట్టుక నీది చావు నాది బతుకంతా దేశానిది అని తన దేశభక్తిని చాటుకున్న మహనీ యుడు కాళోజీ అని ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఒక సిరా చుక్క లక్ష మెదళ్ళకు కదలిక తెస్తుందన్న కాళోజీ 1992 లో భారత ప్రభుత్వం నుండి పద్మ విభూషణ్ అందుకున్నారని అన్నారు.ఆయన జన్మ దినోత్సవాన్ని తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఇంచార్జి ప్రధానోపాధ్యా యులు సుధాకర్, లక్ష్మయ్య, వడ్డేపల్లి, కవిత, స్వప్న, శంకర్ పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు సిద్దార్థ

## భాస్కర్ కుటుంబానికి

## యువనేత భరోసా

## కుటుంబ సభ్యులకు  రూ.50 వేల తక్షణ ఆర్థిక సాయం

## భాస్కర్ కుమార్తెల ఉన్నత

## చదువులకు సహకరిస్తాం





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు, టీవీ-5 రిపోర్టర్ దండ భాస్కర్ (52) కుటుంబానికి బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ బాసటగా నిలిచారు. గత శుక్రవారం అర్ధరాత్రి ఒక్కసారిగా గుండెపోటు రావడంతో హఠాన్మరణం చెందిన సిటీ కేబుల్ భాస్కర్ కుటుంబ సభ్యుల పట్ల యువనేత ఆపద్బాంధ వుడయ్యారు. మంగళవారం ఈదులగూడెంలోని  భాస్కర్ నివాసానికి నల్లమోతు సిద్దార్థ వెళ్ళారు. భాస్కర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. భాస్కర్ కుటుంబ సభ్యులకు తక్షణ సాయంగా రూ.50,000 వేలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వానికి ప్రతీకగా నిలిచాడు. అంతేగాకుండా, భాస్కర్ కుటుంబానికి అండగా నిలుస్తామని చెప్పారు. భాస్కర్ కుమార్తెల ఉన్నత చదువుల కోసం మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు సంపూర్ణ సహకారం అందిస్తారని వెల్లడించారు. భాస్కర్ అకాల మరణం తనను  ఎంతో బాధించిందన్నారు. మీడియా రంగం భాస్కర్ రూపంలో  గొప్ప జర్నలిస్టును కోల్పోయిందని  అన్నారు. యువ జర్నలిస్టులు భాస్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. భాస్కర్ కుటుంబ సభ్యులకు వెన్నుదన్నుగా నిలుస్తామని నల్లమోతు సిద్దార్థ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పల్నాటి జానకి రెడ్డి , ప్రశ్యా శ్రీనివాసరెడ్డి, మన్నెం శ్రీనివాసరెడ్డి, రెడబోతు సంతోష్ రెడ్డి, షోయబ్ , పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జర్నలిస్టులు, తదితరులు ఉన్నారు.

# మట్టేవాడ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి

## సమస్యాత్మక ప్రాంతాల పై ప్రత్యేక నిఘా పెట్టాలి




**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం మట్టవాడ పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న  పోలీస్ కమిషనర్ కు అధికారులు మొక్క ను అందజేసి స్వాగతం పలికారు.  ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్ రెసెప్షన్ సిబ్బంది, స్టేషబ్ సిబ్బంది పనితీరుతో పాటు, పోలీస్ స్టేషన్ లో అత్యధికంగా నమోదు అయిన కేసులు, స్టేషన్ పరిధిలోని కాలనీ ల వివరాలను పోలీస్ కమిషనర్ ఇన్స్ స్పెక్టర్ కరుణాకర్ ను అడిగి తెలుసుకున్నారు.  సీపీ వెంట సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏ ఎస్పీ శుభం పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా కాళోజి నారాయణ రావు 111వ జయంతి వేడుకలు




**అడ్డగూడూరు,అక్షిత ప్రతినిది:** అడ్డగూడూర్  ఎంపీడీవో కార్యాలయంలో కాళోజి నారాయణరావు  111వ జయంతి వేడుకలు నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకరయ్య మాట్లాడుతూ.. తెలుగు భాషకు యాసకు వన్న తెచ్చారని కొనియాడారు.తన రచనలతో సమాజాన్ని జాగృతం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రేమలత, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.